యి. ఇందులో మీ సేవ ద్వారా 4,466 దరఖాస్తులు రాగా, మరో 2551 మంది నేరు

ఒకొక్కరు రూ.2వేలు నష్ట పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# పోటీ ప్రపంచంలో నాణ్యతకు ఎంతో ప్రాధాన్యం




**మన తెలంగాణ/హిమాయత్‌నగర్ :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉత్పత్తి చేసే వస్తువులకు నాణ్యత, మన్నిక ఎంతో అవసరం అని హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. హెచ్‌పిఎల్ ఎలక్ట్రికల్, పవర్ లిమిటెడ్ సంస్థ ఉత్పత్తి చేసిన 5 వస్తువులను ఆయన గ్రీన్‌ల్యాండ్ హోటల్లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎలక్ట్రిక్ విద్యుత్ పరికరాలు ఉత్పత్తుల్లో హెచ్‌పిఎల్ సంస్థ వినియోగదారులకు మంచి ఉత్పత్తులను అందచేస్తూ వినియోగదారుల మన్ననలు అందుకోవాలని ఆకాక్షించారు. రూ.1300 కోట్ల టర్నోవర్‌తో తమ సంస్థ గత సంవత్సరం ప్రముఖ స్థానంలో ఉందని కంపెనీ జనరల్ మనేజర్ ఫణికుమార్ అన్నారు. ఉత్తర భారత దేశంలో ఉన్నటువంటి అధునాతనమైన పరిశ్రమలద్వారా తాము మార్కెట్‌లోకి నాణ్యమై ఉత్పత్తులను ప్రవేశ పెడుతున్నామన్నారు. దేశ వ్యాప్తంగా తమ సంస్థకు 90 శాఖలు, 2700 డీలర్స్ ఉన్నారని, నాణ్యమైన ఉత్పత్తులు అందించడంలో తమ సంస్థ ఎప్పుడు ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మునికుమార్, సుదర్శన్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, కాంట్రాక్టు విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు నక్కా యాదగిరి తదితరులు పాల్గొన్నారు.